# అనుమానం పెనుభూతమై....!

## - భార్యను నరికి చంపిన భర్త

మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ): పచ్చగా సాగుతున్న సంసారంలో అనుమానం పెనుభూతమైయ్యింది.....కలకాలం తోడుండాల్సిన భర్త ... భార్య ను అనుమానించాడు....మరొకరితో వివాహేతర సంబంధం ఉందంటూ వేదించాడు... చివరకు భార్యను కత్తితో నరికి చంపాడు. పవిత్రమైన భార్యాభర్తల బంధాన్ని నగుబాటు చేసే ఈ ఘటన నల్గొండ జిల్లా అడవి దేవలపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పూజల బాల సైదులు, అదే గ్రామానికి చెందిన నరసకుమారి(30) ని 2012 లో వివాహం చేసుకున్నాడు.వీరికి ఒక కుమారుడు, కుమార్తె సంతానం.బాల సైదులు అడవిదేవులపల్లి గ్రామంలో




జాతీయ తెలుగు దినపత్రిక



ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 10 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10




# ఐకెపి కేంద్రాలలో రైతులకు ఎలాంటి

# అసౌకర్యం లేకుండా చూడాలి

- చిట్యాల మండలంలో ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఐకెపి కేంద్రాల ప్రారంభించిన కలెక్టర్
- నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తీసుకొచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలి
- జిల్లా వ్యాప్తంగా 384 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాము
- సన్న ధాన్యానికి రు500 బోనస్ సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) తేమ,తాలు లేకుండా నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించా లని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం నాడు చిట్యాల మండలం, వెలిమినేడు, పెదకాపర్తి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అలాగే వెలిమినేడులో 22 లక్షల నిధుల తో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి ప్రారంభించి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలులో భాగంగా 384 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,అన్ని కొనుగోలు కేంద్రాలలో తాగునీరు,ఓ ఆర్ఎస్ పాకెట్లు,టెంటు,కుర్చీలు వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని, అధికారులు,సిబ్బంది

# "నిడమనూరు ప్రాథమిక వైద్యశాలకు సుస్తి"

ప్రజాజ్యోతి" కథనానికి కలెక్టర్ స్పందన...


-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



## అమ్మ హాస్పిటల్ లో

# అరుదైన శాస్త్ర చికిత్స

హుజూర్ నగర్ ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) పట్టణంలోని మన అమ్మ హాస్పిటల్ నందు డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ విక్రమ్ వైద్య బృందం కలసి వ్యక్తికి అరుదైన శాస్త్ర చికిత్సను అందించారు. బుధవారంమేళ్లచెర వు మండలం కందిబండ గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి గ్రామంలోని చెట్లను నరుకుతుండగా తన చేతిలో ఉన్న మెషిన్ జారడంతో దాన్ని పట్టుకోబోయిన సురేష్ ఎడమ చేయి మిషన్ లో పడడంతో చేతి 7 నరాలు తెగిపోవడంతో పట్టణంలోనీ మన అమ్మ హాస్పిటల్ లో అరుదైన శాస్త్ర చికిత్స చేసి తొలగించాల్సిన చేతి నరాలను జాయింట్ చేసి మరలా సామాన్య స్థితికి చేర్చారు.ఎంతో అరుదైన శాస్త్ర చికిత్సను



## ప్రజలు చేసుకున్న దరఖాస్తులు

# పెండింగ్ పెట్టొద్దు....

## యాదాద్రి కలెక్టర్

రాజాపేట , ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి) ప్రజలు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్ లేకుండా , ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం రాజాపేట తాహశీల్దాం



## ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని

# నెరవేర్చడమే లక్ష్యం

### నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

నిడమనూరు, ఏప్రిల్09(ప్రజాజ్యోతి):ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగుతుందన్నారు .నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని



## జీతాలు ఇప్పించాలని వినతి



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గత మూడు నెలలు జీతాలు ఇప్పించాలి అని కోదాడ మండల ఫీల్డ్ అసిస్టెంట్ లు ఎంపీడీవో రామచంద్రరావు కు బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ జనవరి నెల నుండి ఇప్పటివరకు వేతనాలు అందక కుటుంబ పోషణ భారంగా మారింది అన్నారు. ఇంటి ఖర్చులు, పిల్లల స్కూల్ ఫీజులు, బ్యాంక్ బకాయిలు, పొదుపు సంఘాల చెల్లింపులు కట్టలేక పోతున్నాము అని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పనుల వద్దకు వెళ్ళుటకు పెట్రోల్ ఖర్చులకు కూడా డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు.ఈ జీతాలపైనా ఆధార పడి జీవిస్తున్న కుటుంబాలు, మా యందు దయ ఉంచి మాకు 3 నెలల జీతాలు ఇప్పించాలి అని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రుప్లా, కోశాధికారి సిద్దయ్య, సతీష్, భిక్షం, ప్రమీల, శంకర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకమును సద్వినియోపచ్చుకోవాలి.

**- ఎంపీడీవో మారయ్య.**



**నాగారం ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి.**రాజీవ్ యువ వికాసం పథకము ను సద్వినియోగ పరుచుకోవాలని ఎంపీడీవో మారయ్య అన్నారు. బుధవారం నాగారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులు ఆన్లైన్లో నమోదు చేసుకున్న వివరాలతో పాటు జిరాక్స్ కాపీలను జత చేసి ఇవ్వాలని కార్యాలయంలో దరఖాస్తులను తప్పనిసరిగా విధిగా అందచేయలన్నారు. ఆన్లైన్లో నమోదు చేసుకొని దరఖాస్తులు ఇవ్వనివారు వెంటనే కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. ఈనెల 14 వరకు చివరి రోజు కావున లబ్ధిదారులు గడువు తేదీలోపు ఆన్లైన్ చేసుకోవాలని సూచించారు. మొత్తం మండలంలో 1127 దరఖాస్తు చేసుకోగా 563 దరఖాస్దారులు మాత్రమే పత్రాలను అందజేశారని తెలిపారు. ఆయన వెంట సూపర్డెంట్ ముత్తయ్య జూనియర్ అసిస్టెంట్లు వెంకన్న, అక్తర్ జానీమియా కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గరిడేపల్లి,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గడ్డిపల్లి,పొనుగోడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ బండ కవిత ప్రారంభించారు. మంగళ వారం సూర్యాపేట గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడు, గడ్డిపల్లి గ్రామాల సహకార సంఘాలలో సొసైటీ చైర్మన్ గంట సుధాకర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి విక్రయించుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధర పొందాలని తెలిపారు.ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకి రూ.2320,బి గ్రేడ్ ధాన్యానికి 2300 చొప్పున చెల్లించటం జరుగుతుం దన్నారు.రైతులు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్,ఏఎస్ఓ గోపి కుమార్,వ్యవసాయ శాఖ ఏఈఓ త్రివేణి,సొసైటీ మాజీ చైర్మన్ వీరభద్రయ్య,సొసైటీ డైరెక్టర్లు దొంగరి భద్రయ్య, సెక్రటరీ బచ్చు సైదయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలకు చలించి...అండగా నిలిచిన

## - యూత్ కాంగ్రెస్ నాయకుడు బంటు రమేష్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ):** ధాన్యం అమ్ముకునేందుకు మిల్లు వద్ద రైతులు పడుతున్న కష్టాలను చూసి చలించిన యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బంటు రమేష్ వారికి అండగా నిలబడ్డాడు. మిల్లర్లతో అధికారులతో మాట్లాడి గిట్టుబాటు ధర వచ్చేలా దిగుమతి త్వరగా జరిగేలా కృషి చేశాడు. మిర్యాలగూడ పట్టణంలో గత కొద్దిరోజులుగా మిల్లుల వద్ద రైతులు ఇబ్బంది పడటుండాటాన్ని గమనించిన రమేష్ మంగళవారం రాత్రి తన స్నేహితులు కార్యకర్తలతో కలిసి పలు మిల్లుల వద్దకు చేరుకొని రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గిట్టుబాటు ధర అందించడంతోపాటు త్వరగా దిగుమతి చేసుకోవాలని రైస్ మిల్లు యాజమాన్యంతో మాట్లాడారు. మరోవైపు ఈ సమస్యపై సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేసి అధికారుల దృష్టికి తీసుకుపోయారు. సమస్యను నేరుగా జిల్లా కలెక్టర్ కు తెలిపడం తో సమస్యను పరిష్కరించేలా కలెక్టర్ స్పందించినట్లు రమేష్ తెలిపారు. స్వతహాగా తాను రైతుబిడ్డనని రైతుల కష్టాలు తనకు తెలుసునని ఆరుగాలం శ్రమించిన రైతుకు



న్యాయం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఆయన వెంట నరేందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ భూ సేకరణపై రసాభాస

**ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ బాధిత రైతులతో ఆర్డీవో సమావేశం**

**ఎకరాకు 24 లక్షలు ఇస్తామన్న ఆర్డీవో**

**కుదరదన్న రైతులు**

**న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**



**చింతలపాలెం, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండల కేంద్రంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్‌లైన్ ఎత్తిపోతల పథకం బాధిత రైతులతో ఆర్డీవో శ్రీనివాసులు బుధవారం సమావేశం నిర్వహించారు. భూ సేకరణ చట్టం-2013 ప్రకారం ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం లో భాగంగా పైప్‌లైన్ వల్ల నష్టపోయే రైతులకు ప్రభుత్వ చర్యలు, నష్టపరిహారాలపై వివరణ ఇవ్వడమే ఈ సమావేశ లక్ష్యంగా సాగింది. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. భూములకు గరిష్ఠంగా ఎకరానికి రూ.24 లక్షల వరకు నష్టపరిహారం ఇచ్చే ఉద్దేశంతో పాటు, పైప్‌లైన్ వెళ్ళే దారిలో బోర్లు, చెట్లు, ప్రహరీ గోడలు వంటి వాటికీ వేర్వేరు వాల్యుయేషన్ చేసి పరిహారం చెల్లిస్తామని తెలిపారు. కొంతమంది రైతులు తమ పొలాల మధ్య నుండి పైప్‌లైన్ వెళ్తుందని దీనివల్ల బాగా నష్టపోతున్నామని నష్టపరిహారం ఇంకా పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా శివగంగా లిఫ్ట్ పథకం వల్ల తమ భూములు నష్టపోయినట్లు గుర్తు చేశారు. అప్పుడు ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు కుంట భూమికి రూ.3 లక్షల పరిహారం డిమాండ్ చేయగా, ఆర్డీవో స్పందిస్తూ రైతులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే వినతిపత్రం రూపంలో అందించాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. తమ భూములకు తగ్గ నష్టపరిహారం చెల్లించకపోతే ఎత్తిపోతల పైప్‌లైన్ కోసం తమ భూములను ఇవ్వబోమని రైతులు స్పష్టం చేస్తూ ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు.



# వరంగల్ సభను విజయవంతం చేయాలి



## - మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

**హాలియా,ఏప్రిల్9(ప్రజా జ్యోతి) :** ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రజతోత్సవ బహిరంగ సభ గోడ పత్రికను క్యాంపు కార్యాలయంలో హాలియా పట్టణంలో బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలను వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలన్నారు.పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రతి పల్లె పట్టణంలో గులాబీ జెండాను ఎగరవేయాలని కోరారు.రేవంత్ రెడ్డి పరిపాలనపై ప్రజలు విరక్తితో ఉన్నారని క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.గత పది ఏళ్ళు అధికారాన్ని అనుభవించి అధికారం పోయిన తర్వాత పార్టీ మారిన వలసవాదులకు పార్టీలో స్థానం లేదని స్పష్టం చేశారు.పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత నేనే తీసుకుంటానని భరోసా కల్పించారు.అధికార పార్టీ నాయకుల మెప్పు కోసం పనిచేసే అధికారులను బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎ ఒక్కరిని వదిలిపెట్టను.అందరిని గుర్తుపెట్టుకుంటానని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్,నాగులవంచ తిరుపతిరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడవల్లి మహేందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్,బొల్లం రవి, హాలియా పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# "నిడమనూరు ప్రాధమిక వైద్యశాలకు సుస్తి"

## ప్రజాజ్యోతి" కథనానికి కలెక్టర్ స్పందన...

## -ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**నిడమానూరు , ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి ):** నిడమనూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను బుధవారం ఆదేశించారు.గత పక్షం రోజుల క్రితం నిడమనూరు ప్రాథమిక వైద్యశాలకు సుస్తి???...అనే కథనం ప్రజాజ్యోతి లో మార్చి22న ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే ఈ విషయం పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందించి...నిడమనూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.అదేవిధంగా పి హెచ్ సి పాతబడిపోయి,పెచ్చులు ఊడిపోతున్నందున నూతన భవన నిర్మాణాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. సాధ్యమైనంత త్వరగా ఈ భవన నిర్మాణం పూర్తయితే కొత్త భవనంలోకి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మార్చవచ్చున్నారు. అందువల్లన ఈ నెలలోనే భవన నిర్మాణాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఇన్ పేషెంట్, ఏ ఎన్ సీ రిజిస్టర్ లను, హై రిస్క్ చార్టును తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి నిడమనూరు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున అన్ని వైద్య సేవలను పి హెచ్ సి ద్వారా అందించేందుకు డాక్టర్లు కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని చెప్పారు.ప్రస్తుతం నిడమనూరు పి హెచ్ సి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ఆమె డాక్టర్ అరవింద్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.అనంతరం నిడమానూరు తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తులు, ధరణి దరఖాస్తుల పై ఆరా తీశారు.నూతన రేషన్ కార్డులకు పెద్ద మొత్తంలో దరఖాస్తులు వచ్చేందుకు అవకాశం ఉన్నందున ఎప్పటి దరఖాస్తులు అప్పుడే పరిశీలించి విచారణ పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి తహశీల్దార్ కృష్ణయ్యను ఆదేశించారు. అదేవిధంగా రబీ ధాన్యం కొనుగోలు కు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు .రైతులకు ఇబ్బంది కలుగకుండా అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడమే కాకుండా, జాప్యం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎప్పటికప్పుడే మిల్లులకు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ సందీప్, అనిల్, డాక్టర్ అరవింద్, రఫీ తదితరులు,పాల్గొన్నారు.



# సర్కారు బడి పిలుస్తోం ది రా కదలిరా

## - బడిబాట ఫ్లెక్సీ, కరపత్రం, క్యాలెండర్ లతో జడ్పీబాయ్స్ హైస్కూల్ ముందస్తు ప్రచారం ప్రారంభం




**కోదాడ టౌన్, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి):** కోదాడ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు " బడిబాట" కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల నయా నగర్ నుండి ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 2025- 26 విద్యా సంవత్సరంలో తమ పాఠశాలలో ప్రవేశం పొందవలసిందిగా కోరారు. ఉన్నత విద్యార్హతలు, అనుభవం, అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు, విశాలమైన డిజిటల్ తరగతి గదులు, ఆట స్థలం, గ్రంథాలయం, సైన్స్ ప్రయోగశాల కలిగి, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల దుస్తులు అందిస్తూ , ఏఐ కృత్రిమ మేధా విద్యా విధానాన్ని ఉపయోగిస్తూ విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన విద్యనందించే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పైసా ఖర్చు లేని నాణ్యమైన విద్యను పొందాలని కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ కోరారు. 2024 -25 విద్యా సంవత్సరంలో తమ పాఠశాలలో జరిగిన వివిధ విద్యాసంబంధమైన కార్యక్రమాల వివరాలను, పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, ప్రత్యేకతలను కరపత్రం రూపంలో ముద్రించి, విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించి ప్రచారంకొనసాగిస్తున్నారు.బడిబాట ర్యాలీ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ .హరిప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి - ఆర్డీవో శ్రీనివాసులు

**చింతలపాలెం ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఐకెపి కేంద్రాన్ని బుధవారం డీసీసీబీ డైరెక్టర్ వేమూలూరి రంగాచారి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల తమ ధాన్యాన్ని తమ కల్లాల వద్ద శుభ్రంగా తాలు లేకుండా చేసి 17% తేమ ఉండేటట్లుగా చేసుకొని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని, ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ను ప్రతి రైతు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేందర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వేమూలూరి రంగాచారి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సంఘ డైరెక్టర్ షేక్ రిజ్వాన భాషా, మాజీ సర్పంచ్ చెన్నయ్య, సంఘ సెక్రటరీ యలమంద రావు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# యాసంగి సీజన్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు

## జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని వనజాత



**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** యాసంగి 2024-25 సీజన్లో ధాన్యం సేకరణ సజావుగా జరిపేందుకు అధికార యంత్రాంగం అన్ని చర్యలను తీసుకుంటుంది.ఇప్పటికే ప్రతిపాదించిన,372 కేంద్రాలలో 25 కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి.కొను గోళ్లు కూడా మొదలు అయ్యాయి.ఈ పంట కాలంలో అధిక దిగుబడి రానున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ధాన్యం సేకరణలో నిమగ్నమ య్యారు.గత సీజన్ల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా,కలెక్టరేట్ లోని జిల్లా పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు. దానికి గాను ప్రత్యేకంగా " 9281423621 " నెంబర్ కేటాయించి,ఫిర్యా ధుల కోసం కొనుగోలు కేంద్రాల ఏజెన్సీ ల ప్రతినిధులు,పౌర సరఫరాల సిబ్బంది,రవాణా కాంట్రాక్టర్ ల నుండి ఒక ప్రతినిధిని కేటాయించారు. ఇట్టి కాల్ సెంటర్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు,రవాణా చెల్లింపులు తదితర విషయాలపై ఎలాంటి సందేహాలు మరియు పిర్యాదులు ఉన్న సత్వర పరిష్కారం దొరుకుతుందని జిల్లా మేనేజర్ హరికృష్ణ తెలిపారు.జిల్లా పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో బుధవారం జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత ఇట్టి కాల్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో జిల్లా మేనేజర్ హరికృష్ణ, సహాయ పౌర సరఫరాల అధికారి రోజా రాణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా సహకార అధికారి శ్రీధర్, మరియు జిల్లా వ్యవసాయ అధికారిణి నీలిమ పాల్గొన్నారు .వీరితోపాటు జిల్లాలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు,ఇతర అధికారులు హాజరయ్యారు.

# గ్రామ పంచాయతీ ని తనిఖీ చేసిన డిపిఓ



**గరిడేపల్లి,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):** జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రెడ్డి గరిడేపల్లి గ్రామ పంచాయతీని బుధవారం సందర్శించి తనిఖీ చేశారు.పంచాయతీ రికార్డ్స్,ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్,నర్సరీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం గ్రంథాలయం దగ్గరలో ఉన్న సర్వేనెంబర్ 716 లో గల వివాదాస్పదమైన భూమిని పరిశీలించారు.ఆయన వెంట ఎంపీఓ వీరయ్య,పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరావు, సైదా,ఫీల్డ్ ఆఫీసర్ మేకపోతుల సరిత,రావుల వెంకన్న, నర్సిరెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణీలు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలి

## ఐసిడిఎస్ సూపవైజర్ రేవతి



**గరిడేపల్లి,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):** గర్భిణీ స్త్రీలు ఆరోగవంతమైన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేవతి అన్నారు.బుధవారం మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో అంగన్వాడీ 2లో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని ఈ నెల 08 నుండి 23 వరకు 15 రోజులు నిర్వహిస్తామన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు మొదటి 100 రోజులు చాలా ముఖ్యమని గుడ్లు,ఆకు కూరలు ఇలా బలమైన ఆహారం తీసుకున్నపుడే పుట్టే బిడ్డ,తల్లి ఆరోగ్యంగా ఉంటారన్నారు.గర్భవతులకు, బాలింతలకు బరువు ఎత్తులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆరోగ్య సూత్రాలతో పాటు పౌష్టిక ఆహారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగమణి,చంద్రకళా, గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ ఛలో వరంగల్ సభకు వేలాదిగా తరలి రావాలి

### - మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు





**మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ):** ఈ నెల 27 వ తారీఖున వరంగల్ జిల్లా ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు దగ్గర బి ఆర్ ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకల బహిరంగ సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుండి వేలాదిగా తరలిరావాలని అన్నారు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు నల్లమోతు భాస్కర్ రావు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశము నిర్వహించారు. మాజీ ఎమ్మెల్య ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్బంగా భారీయెత్తున రజతోత్సవంనిర్వహించేందుకు అధినేత కెసిఆర్ సన్నద్దమైన విషయం తెలిసిందేనన్నారు. అందులో భాగంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి ఎక్కువ మొత్తములో తరలివెళ్లాడానికి సంసిద్ధంగా ఉండాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.నియోజకవర్గము లో అన్నీ గ్రామాలలో గోడ పోస్టర్స్,వాల్ పెయింటింగ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువ గా ఉన్నందున ఎక్కువ శాతం బస్సులు , స్వంత కార్లలో వచ్చేందుకు ప్రణాళిక ఏర్పాటుచేసుకోవాలని , అన్నీ గ్రామాలనుండి, పట్టణం నుంచి ఉదయం 9 గంటలకే బయలుదేరే విధముగా చూస్కోవాలన్నారు. అలాగే ప్రతి బస్సులో వాటర్ క్యాన్లు మధ్యలో భోజన ఏర్పాటు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమవ ఖలోదుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎండి. మోషీన్ అలీ,బైరం సంపత్, ధనావత్ చిట్టిబాబు నాయక్,అన్నభిమోజు నాగార్జునచారి,జొన్నలగడ్డ రంగారెడ్డి,ఎండి.యూసుఫ్, కుందూరు వీరకోటి రెడ్డి,ఎండి. మాక్దూమ్ పాషా,మట్టపల్లి సైదయ్య యాదవ్,నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య,ఎండి. ఇలియాస్ ఖాన్, అంగోతు హాతీరం నాయక్, కుర్ర సేవ్య నాయక్ తదితరులు ఉన్నారు.

## రిలీఫ్ ఫండ్. పేదలకు వరం లాంటిది

### తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు.. జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు



**తుంగతుర్తి, ఏప్రిల్ 9, ( ప్రజా జ్యోతి):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన పలువురికి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు న్యాయం చేసే ప్రభుత్వా%శీ% అని బడుగు బలహీన వర్గాలకు ఆదుకునే ప్రభుత్వం అన్నారు మన శాసనసభ్యులు నియోజకవర్గాన్ని ఇప్పటికే 14 వేల కోట్లతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని త్వరలో మరెన్నో అభివృద్ధి పథకాలు ఇస్తారని తెలియజేశారు. అనంతరం వారి చేతుల మీదుగా ముగ్గురు లబ్ధిదారులక ు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. చిర్ర లింగరాజు రూ.60.000 వేలు, చామకూరి వీరస్వామి రూ.34.500, వగలగాని ఉప్పలయ్య రూ.23000 వేల రూపాయలు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల కొమురెల్లి,కాంగ్రెస్ నాయకులు పేర్ల చిన్న వీరన్న, కుంచం మైసయ్య, వగలగానిసుదర్శన్, మంగళపల్లి నాగరాజు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి,ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బాబు జగ్జీవన్ చౌరస్తా వద్ద భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఎన్ ఎస్ యు ఐ జెండా ఆవిష్కరించి,విద్యార్థి సంఘం స్థాపనకు కృషి చేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల పనిచేస్తూ వారికి అండగా నిలబడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించి ందని అన్నారు. విద్యార్థుల హక్కులను వారికి తెలుపుతూ ,విద్యారం గంలో న్యాయం, సమాన హక్కుల కోసం పోరాటం చేస్తూ, వివిధ సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తు ముందుకు వెళుతున్న ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలకు,నాయకులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అవేస్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖ బాబురావు,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి రవి కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి,ఎన్ ఎస్ యు ఐ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లెపల్లి వినయ్, జిల్లా కార్యదర్శి ఎండి. మసూద్, ఎండి. అసద్, భువనగిరి మండల అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, కొండోజు రోహిత్,ఎండి. అబెద్ పోతరాజు శివ సాయి నల్లమాస రాకేష్, చిదరకంటి నవీన్,ఊగ్గి ప్రసాద్, మాజీ ఎన్ ఎస్ యు ఐ సీనియర్ నాయకులు దొనకొండ రాములు, బీసుకుంట్ల సత్యనారాయణ, పిట్టల బాలరాజు, తాడురి నరసింహా, ఎండి. సలావుద్దీన్, గుర్రాల శ్రీనివాస్, పోకల యాదగిరి,బర్రె నరేష్,కొల్లూరి రాజు,విట్టల్ వెంకటేష్, కొండమడుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అనుమానం పెనుభూతమై....!

## - భార్యను నరికి చంపిన భర్త



**మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ):** పచ్చగా సాగుతున్న సంసారంలో అనుమానం పెనుభూతమైయ్యింది.....కలకాలం తోడుండాల్సిన భర్త ... భార్య ను అనుమానించాడు....మరొకరితో వివాహేతర సంబంధం ఉందంటూ వేదించాడు... చివరకు భార్యను కత్తితో నరికి చంపాడు. పవిత్రమైన భార్యాభర్తల బంధాన్ని నగుబాటు చేసే ఈ ఘటన నల్గొండ జిల్లా అడవి దేవలపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పూజల బాల సైదులు, అదే గ్రామానికి చెందిన నరసకుమారి(30) ని 2012 లో వివాహం చేసుకున్నాడు.వీరికి ఒక కుమారుడు, కుమార్తె సంతానం.బాల సైదులు అడవిదేవులపల్లి గ్రామంలో పానీపూరి వ్యాపారం నిర్వహిస్తూ జీవనంసాగిస్తున్నాడు చాలా రోజుల నుంచి నరస కుమారి ప్రవర్తన ను బాల సైదులుఅనుమానిస్తున్నాడని,భార్యకు వివాహేతర సంబంధం ఉందని ఆరోపి స్తున్నాడని,దీనిపై చాలా రోజుల నుంచి ఇరువురు మధ్య గొడవలు జరుగుతు న్నాయని సమాచారం కాగాఈవిషయం లోనే గత రాత్రి కూడా మరోసారి ఘర్షణ జరిగినట్లు ఇరుగు పొరుగు సమాచారం ఇది మనసులో పెట్టుకుని భర్త రాత్రి కత్తితో నరస కుమారి తలపై కొట్టగా అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది.స్థానికుల సమాచారంతో సంఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించారు.సమాచారం అందుకున్న రూరల్ సి ఐ పిఎన్ డి ప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి గువ్వల శివయ్య ఫిర్యాదు మేరకు బాల సైదులు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.



## చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయం

**తుంగతుర్తి, ఏప్రిల్ 9, (ప్రజా జ్యోతి):** వేసవిలో జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారుల దాహం తీర్చడానికి రాహుల్ అన్న యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోనీ కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న స్తూపం దగ్గర ప్రముఖ పారిశ్రామికవేత్త తిరుమల ప్రగడ రాహుల్ అన్న యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో చలి వేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు, జై భీమ్ సం విధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో,రాహుల్ యువసేన యూత్ సభ్యులు మరికంటి చంటి, కాసర్ల పరుశురాం, మల్లెపాక సందీప్, మధు, ఆవుల కొమురెల్లి, మల్ల పాక వెంకటయ్య, మల్లపాక వీరన్న, మట్టపల్లి లింగయ్య, రాజబోయిన రాజేష్, మల్ల పాక విలేకర్, మల్లపాక రాకేష్, కాసర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై అవగాహన కార్యక్రమం

## -రాష్ట్ర వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తిమినేని వీరయ్య.




**మునగాల ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):**-భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం ఆవరణలో వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తిమినేని వీరయ్య ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారుజై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు గ్రామస్థాయి బ్లాక్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారుప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకుప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారుజై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని ఆయన అన్నారు.అనంతరం పార్టీ నాయకుల,కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్,యలక నరేందర్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, మాతంగి బసవయ్య, దేవినేని రవి, సాయి,ఓరుగంటి రవి,కీత రమేష్, జానకి రెడ్డి,గన్నా నర్సింహరావు, జెవిఆర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలి కలెక్టర్: ఇలా త్రిపాఠి

**చిట్యాల మండలంలో ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఐకెపి కేంద్రాల ప్రారంభించిన కలెక్టర్**
**నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తీసుకొచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలి**
**జిల్లా వ్యాప్తంగా 384 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాము**
**సన్న ధాన్యానికి రు500 బోనస్ సద్వినియోగం చేసుకోవాలి**





**చిట్యాల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి)** తేమ,తాలు లేకుండా నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం నాడు చిట్యాల మండలం, వెలిమినేడు, పెదకాపర్తి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అలాగే వెలిమినేడులో 22 లక్షల నిధుల తో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి ప్రారంభించి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలులో భాగంగా 384 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,అన్ని కొనుగోలు కేంద్రాలలో తాగునీరు,ఓ ఆర్ఎస్ పాకెట్లు,టెంటు,కుర్చీలు వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని, అధికారులు,సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.నకిరేకల్ నియోజకవర్గంలో మొత్తం 50 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా,45 దొడ్డు ధాన్యం కేంద్రాలు,5 సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం సాధారణ ధాన్యం రకానికి ప్రకటించిన మద్దతు ధర రూ 2300/-, గ్రేడ్ "ఏ" రకానికి క్వింటాలుకు రు.2,320/- తో పాటు,సన్న ధాన్యానికి రు.500 బోనస్ ను పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు తాలు, తేమ లేకుండా ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని నిర్వాహకులు ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని,రైతులకు రెండు,మూడు రోజుల్లో ధాన్యం అమ్మిన డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో జమ అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని,నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యానికి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువపత్రాలు ఇవ్వాలని అన్నారు.రైస్ మిల్లర్లు, రైతులకు తాలు,తేమ సమస్యలు రాకుండా ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ మిషన్లు ఏర్పాటు చేశామని, అంతేకాక మాన్యువల్ ప్యాడీ క్లీనింగ్ మిషన్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. అంతకుముందు గుండ్రంపల్లి గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అనంతరం మాట్లాడుతూ రైతు పండించిన పంట ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని దళారు చేతిలోకి వెళ్లకుండా డైరెక్ట్ ఐకెపి కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని అమ్మకాన్ని చేయాలని అన్నారు. అనంతరము ఆరెగూడెం,చిన్న కాపర్తి, పిట్టంపల్లి గ్రామాలలో ఐకెపి సెంటర్లు ప్రారంభం చేశారు. జిల్లా సహకార అధికారి పత్యానాయక్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి,వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,తహసిల్దార్ జి కృష్ణ నాయక్,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,సిఐ నాగరాజు ఎస్సై ధర్మ,మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, మాజీ ఎం సి చైర్మన్ కాటం వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ మెంబర్ బత్తుల మల్లేష్ గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,ఏఎంసి డైరెక్టర్ కోనేటి యాదగిరి,పిశాటి బిష్మారెడ్డి,అంతటి పారిజాత నరసింహ,దేశబోయిన మల్లమ్మ,కంచర్ల వెంకటరెడ్డి,రామచంద్రం,ఆవుల నాగరాజు,బడుగు లింగస్వామి,గోలి గణేష్,కాటం సత్తయ్య,యాకారి లింగస్వామి, నాగంపల్లి కిషోర్,బోయపల్లి వెంకన్న,ఏఈఓ కృష్ణకుమారి స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మత్స్యగిరి ఆలయంలోని అన్న ప్రసాద వితరణకు 25 వేల విరాళం

**వలిగొండ ఏప్రిల్09 (ప్రజాజ్యోతి న్యూస్):** మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి రోజు కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ కేంద్రానికి మండలంలోని టేకులసోమారం కు చెందిన రేఖల అంజయ్య గౌడ్ బుధవారం పాల్గొని స్వామీ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 25 వేల రూపాయల విరాళం అందజేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు తెలిపారు.

# నర్రా రాఘవరెడ్డి సేవలు మరువలేనివి: అభినయ శ్రీనివాస్

## ప్రజల పక్షపాతి ఎర్రజెండా ముద్దుబిడ్డ నర్రా రాఘవరెడ్డి



**చిట్యాల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి)** జన హృదయ నేతగానే కాకుండా ప్రజా కళాకారుడి గా ప్రజల సమస్యల పరిష్కారానికి జీవితం అంతా కృషి చేసిన కా, నర్రా రాఘవరెడ్డి సేవలు మరువలేనివి అని సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ అన్నారు.చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో నర్రా రాఘవరెడ్డి పేరున కవి ఏబూషి నర్సింహా రాసిన పాటల సీడీని బుధవారం నాడు ఆవిష్కరించిన సభలో ఆయన మాట్లాడారు. రాఘవరెడ్డి వర్దంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో గేయ రచయిత అంబటి వెంకన్న తో పాటు పాల్గొని ఆవిష్కరించారు.పల్లెలలో ప్రజల బాధలు కళ్ళార చూసిన రాఘవరెడ్డి పల్లె సుద్దుల ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరిచేవారని కొనియాడారు.చట్ట సభల్లో ప్రజల గొంతు వినిపించిన రాఘవరెడ్డిని ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు మరిచిపోలేరని చెప్పారు.రాఘవరెడ్డి పేరున పాట వ్రాసిన ఏబూషి నర్సింహా ను,పాట సిడీ కి సహకారం అందించిన నర్రా ప్రవీణ్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి లను ఆయన అభినందించారు.రచయిత అంబటి వెంకన్న మాట్లాడుతూ ప్రజల పక్షపాతి, ఎర్ర జెండా ముద్దుబిడ్డ నర్రా రాఘవరెడ్డి గురించి ఎంత చెప్పినా తక్కువే అని అన్నారు.చింతపల్లి క్రిష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్,జిట్ట సరోజ, నర్రా ప్రవీణ్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి,బూరుగు గోపి క్రిష్ణ మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి,నర్రా కిశోర్ రెడ్డి,రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య, బూరుగు శ్రీను, శంకర్, క్రిష్ణ వేణి, విజయ్ కుమార్, రాచకొండ అండాలు, రమేష్, శేఖర్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈదులగూడ అంగన్వాడీలో పోషణపక్షం పై థీమ్ లతో అవగాహన



**మిర్యాలగూడ,ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ):-** మహిళా శిశు సంక్షేమ శాఖ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ ఈదులగూడెం అంగన్వాడి కేంద్రాలలో బుధవారం పోషణ పక్షం నిర్వహించారు.సూపర్వైజర్ నాగమణి థీమ్ లతో గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. గర్భంలో శిశువు పడ్డ నుండి జననం వరకు 270 రోజులు గర్భిణీ పోషక విలువల ఆహారాన్ని తీసుకున్నట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందనీ బి డ్డ పుట్టిన గంటలోపే వచ్చే ముర్రు పాలను పట్టిస్తూ 6నెలల వరకు కేవలం తల్లి పాలుమాత్రమే తాగించాలన్నారు. ఎటువంటి పానీయాలు త్రాగించకుండా 7వ నెల నుండి బిడ్డకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలన్నారు. ప్రతిరోజు బిడ్డ తీసుకునే ఆహారాన్ని మోతాదు పెంచుతూ 24 నెలల వరకు అనగా 2సంవత్సరాలు (730) రోజులు మొత్తం 1,000 రోజుల వరకు జాగ్రత్త కాపాడుకుంటే బిడ్డ ఆరోగ్య పోషణ పరిస్థితి చాలా చురుగ్గా ఉంటుందని, లేకుంటే పోషణ లోపానికి గురయ్యి శిశుమరాణాలకు దారితీస్తుందన్నారు. గర్భస్థ శిశువు నుండి 2సంవత్సరాల వరకు, 1,000 రోజులు చాలా ముఖ్యమైనరోజులన్నారు. ఈ విషయాలపై అవగాహన పెంచుకొని , ఆరోగ్యకరమైన తల్లి బిడ్డలనుచూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, అంగన్వాడీ టీచర్స్ బొందు పార్వతిసిహెచ్.రామానుజమ్మ, జి.రజిత, ఎం.లలితమ్మ , హెల్పర్స్ ఆశా వర్కర్స్ నవ్య, స్రవంతి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, కౌమారదశ బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

# ఊర చెరువు మరమ్మత్తు పనులు ప్రారంభించిన శాసనమండలి చైర్మన్



**చిట్యాల ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో 1 కోటి 18 లక్షల రూపాయల తో ఊర చెరువు మరమ్మతు పనులను తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు.పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడి పాటి లక్ష్మి నర్సింహ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, వనమా వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు ,సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, ఉద్యమ నాయకులు జనపాల శ్రీను, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్ మర్రి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వంటగ్యాస్ తో రోడ్డెక్కిన సీపీఎం పార్టీ

**పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి - సిపిఎం డిమాండ్**



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి)** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో గ్యాస్ సిలిండర్ తో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు ఒకవైపు ఆకాశాన్ని అంటి సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితుల్లో ఉన్నారని ఇప్పుడు మళ్లీ వంట గ్యాస్ ధరను పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాల నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి పొన్న మోని కృష్ణ నాయకులు గూడూరు కృష్ణారెడ్డి అనసూయ అలీ సాయి రామచంద్రం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు మేలు

**-మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఫకీర్ మల్లారెడ్డి**



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు మేలు జరుగుతుందని మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఫకీర్ మల్లారెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని పెద్దగూడెం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులు కొంగరి బుచ్చిరెడ్డి16500 బెల్దే వేణు60,000 శ్రీరామ్ యాదగిరికి 44,000 కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఫకీర్ మల్లారెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు పకీర్ నర్సిరెడ్డి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గట్టు రామ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### : విధుల పట్ల నిర్లక్ష్యం ఉట్లపల్లి పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ):** విధి నిర్వహణలో అలసత్వం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మండలంలోని ఊట్లపల్లి పంచాయతీ కార్యదర్శి పెసర యాదగిరిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకెళ్తే గ్రామపంచాయతీ విధుల్లో భాగంగా గ్రామానికి చెందిన రజియా, ఇరుగుదిండ్ల లక్ష్మమ్మ లకు చెందిన నివాసగృహాల మోటేషన్ అమలులో సరైన ధృవ పత్రాలు, ఆధారాలు లేకుండా 30/12/ 2020 సంవత్సరానికి సంబంధించిన రివిజన్ రిజిస్టర్ లో మార్పులు చేసిన ఘటనపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేసిన అధికారులు అతడిని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

# నాంపల్లి లో బీజేపీ క్రియాశీల సభ్యుల సమావేశం

**నాంపల్లి, ఏప్రిల్,09(ప్రజా జ్యోతి):**భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా శాఖ పిలుపు మేరకు నాంపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ ఆధ్వర్యంలో జరిగిన క్రియాశీలక సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ నెల 10, 11,12 తేదీలలో ప్రతి గ్రామంలో గామ్ చలో బస్తి చలో అభియాన్ కింద ప్రతి గ్రామానికి ఒక ముఖ్య వక్తని ఆ గ్రామానికి పంపించి,ఆ వక్త పార్టీ నిర్దేశించిన బూత్ కమిటీల ఎన్నిక పార్టీ జెండా ఆవిష్కరణ వివరాలు, వాజ్ పాయి శతజయంతి ఉత్సవాల, పేరుమీద సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పైన అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో వార్డు మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీగా అవకాశం ఉన్నచోట ప్రతి కార్యకర్త పోటీ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా రాష్ట్ర కోశాధికారి వర్త్య శంకర్ నాయక్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు చల్లమల్ల కాంతారెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్,



ఓబీసీ మోర్చ నాంపల్లి మండల అధ్యక్షులు పంగ ఈశ్వర్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు మారపాకుల శివ, నాంపల్లి బూత్ అధ్యక్షులు తిప్పని శ్రీధర్ రెడ్డి, పెద్దాపురం బూత్ అధ్యక్షులు పోలేని ప్రశాంత్, కూరాకుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

### - గ్యాస్ బండలతో రహదారిపై రాస్తారోకో



**కోదాడ టౌన్, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి):** కోదాడ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు సిపిఐ కోదాడ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు లు అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణములో ప్రధాన రహదారిపై గ్యాస్ బండలతో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా గ్యాస్ ధరలు గ్యాస్ బండకు 50 రూపాయలు పెంచడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు తగ్గుతున్న నేపథ్యంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాల్సిన ప్రభుత్వం కార్పోరేట్లకు వత్తాసు పలుకుతూ ప్రజలపై భారాలు మోపుతూ ధరలు పెంచడం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణ, షేక్ లతీఫ్, మాతంగి ప్రసాద్, కొండ కోటేశ్వరరావు ,ఎస్ కే రేహమాన్, రాయపూడి కాటమరాజు. అల్వాల గురవయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హక్కులకై నిరంతరం పోరాడేదే "ఎన్.ఎస్.యు.ఐ"

### పట్టణ అధ్యక్షులు కుక్క అరుణ్ ప్రకాష్

### ఘనంగా ఎన్ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి)** విద్యార్థుల హక్కులకై నిరంతరం పోరాడేదే "ఎన్.ఎస్.యు.ఐ"అని ఎన్.యస్.యు.ఐ పట్టణ అధ్యక్షులు కుక్క అరుణ్ ప్రకాష్ అన్నారు. ఎన్.యస్.యు.ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని భూదాన్ పోచంపల్లి పట్టణ అధ్యక్షులు కుక్క అరుణ్ ప్రకాష్ చేతుల మీదుగా జెండ ఆవిష్కరణ నిర్వహించారు. అలాగే స్థానిక ప్రాథమిక వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కుక్క అరుణ్ ప్రకాష్ మాట్లాడుతూఎన్.యస్.యు.ఐ దేశంలో 40 లక్షల సభ్యత్వంతో సుమారు 15000 కళాశాలలో కార్యకలాపాలు కొనసాగిస్తు విద్యార్థుల హక్కులు సమన్యాయం,సమానత్వం మరియు ప్రజాస్వామ్య విలువలు ప్రోత్సహిస్తుందని విద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకురావటానికి కృషి చేశిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి కుక్క కుమార్ యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చేరాలా సుదీర్ యువజన కాంగ్రెస్



అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రుద్ర చందు యువజన కాంగ్రెస్ మండల8 అధ్యక్షులు గ్యార సందీప్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్ యువజన కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి జీనుకల జయసూర్య మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శిలు పెంట నవీన్ గంగాదేవి మహేష్ అధ్యక్షులు చేరాల మహేందర్, టౌన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కుక్క వంశీ నవీన్ సన్నీ భాను తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో సహ పంతి భోజన కార్యక్రమం

**మునగాల ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈ ధరావు ఏర్పాటుచేసిన సన్నబియ్యంతో సహ పంతి భోజన కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తిమినేని వీరయ్య పాల్గొన్నారు. భోజన కార్యక్రమం అనంతరం ముత్తిమినేని వీరయ్య మాట్లాడుతూ భారతదేశంలోని ఎక్కడా లేని విధంగా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాత్రమే పంపిణీ చేస్తుందని ఆయన ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి బసవయ్య, నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి ,చింతకాయల నాగరాజు, ఎండి రషీద్ ,శెట్టి గిరి, పనస శంకర్, బెజవాడ గోవర్ధన్, అక్కినపల్లి రవి, గుండు నాగేశ్వరరావు ,గట్టు వెంకన్న, పంది జానీ, లంజపల్లి శ్రీను, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# యువత బెట్టింగులు, అసాంఘిక కార్యక్రమాలకు బానిసలవ్వద్దు : డీఎస్పీ పార్థసారథి

## - బెట్టింగ్ యాప్ లపై పోలీసుల అవగాహన



**తుంగతుర్తి, ఏప్రిల్ 9,(ప్రజా జ్యోతి):** ఆన్‌లైన్ బెట్టింగ్ పాల్పడుతూ డబ్బులు పోగొట్టుకుంటున్నారని, ఆన్‌లైన్ బెట్టింగ్లకు, అసాంఘిక కార్యక్రమాలకు యువత బానిసలు కావద్దని పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినూత్న ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో రామాలయం సెంటర్ లో ఆటో డ్రైవర్ల తో పాటు గ్రామస్తులకు, యువకులకు సైబర్ నేరాలు బెట్టింగ్ ల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట డిఎస్పి పార్థసారథి మాట్లాడుతూ... యువత బెట్టింగు లు, ఆన్లైన్ యాప్ ల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఫేస్‌బుక్, ఇనిస్టాగ్రామ్ వంటి సామాజిక మధ్యమంలో వస్తున్నవ వాటిని నమ్మొద్దన్నారు. చాలామంది బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకొని ప్రాణాలను తీసుకుంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం చే రోడ్డు భద్రత, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు బెట్టింగ్ యాప్ లపై కళాకారుల ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది,వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన ధరలను తగ్గించాలి

## -సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దేవరం వెంకటరెడ్డి.



**మునగల ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి):-** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బుధవారం మునగాల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మునగాల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గ్యాస్ బండపై పెంచిన 50 రూపాయలను వెంటనే ఉపసంహ రించుకోవాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దేవరం వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ధరలు తగ్గించేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. వంట గ్యాస్ ధర 50 రూపాయలు పెంచడం వలన ప్రస్తుతం ఉన్న 876 నుండి 905 రూపాయలకు పెరగడంతో పేద మధ్యతరగతి ప్రజల పై అధిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే అనేక రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై అధికభారాలు పడతాయన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిలు వెంకన్న, గడ్డం వినోద్, బోళ్ళ మంగారెడ్డి, ఉప్పల పిచ్చమ్మ, లవంగి గోపాలం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్ పెట్టొద్దు....యాదాద్రి కలెక్టర్



**రాజాపేట , ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి)** ప్రజలు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్ లేకుండా , ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం రాజాపేట తాహశీల్దార్ కార్యాలయం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ధరణిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ధరణి లో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం వచ్చిన అప్లికేషన్ లను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంట వెంటనే పరిష్కరించి ప్రజలకు అందించాలన్నారు.ే ంషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన ఎంక్వయిరీ చేసి దరఖాస్తుదారులకు అందించే విధంగా చూడాలని ఆదేశించాం ం.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసి అర్హులైన లబ్ధి దారులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ కి ఆదేశాలు జారీ చేశారు.ఇ ందిరమ్మ ఇండ్లలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం ఈ నెల 14 వ తేదిన గడువు ముగియునందున్న ప్రజలకు అవగాహన కల్పించి లబ్ధిపొందేలా చూడాలన్నారు. ఆయన వెంట తహసిల్దార్ ఇంద్రకార్ అనిత, ఎంపీడీవో నాగవేణి, డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత



**చిట్యాల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి)**రోడ్డు ప్రమాదాల నివారణకు మిషన్ త్రిబుల్ ఆర్ (రోడ్డు సేఫ్టీ,రోడ్డు రూల్స్,రోడ్డు రెస్పాన్స్ బులిటీ) అవగాహన కార్యక్రమం చిట్యాల పట్టణంలో రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి సీఐ కే నాగరాజు చిట్యాల ఎస్ఐ ఎన్ ధర్మ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా,రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు.ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని, ఏదైనా కార్యక్రమానికి వెళ్ళాలంటే ముందుగానే బయలుదేరడం మంచిది అన్నారు.వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు.వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు కావలసిన తగు చూచనల పైన గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు ప్రమాదాలకు గల కారణాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.అనంతరం ప్రమాదాలు గురైనప్పుడు సి.పి.ఆర్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం




**చౌటుప్పల్, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి )** గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైన సంఘటన చౌటుప్పల మండలం దండు మల్కాపురం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయ పైపుల పరిశ్రమ రోడ్డు వద్ద గుర్తు తెలియని వ్యక్తి ( 55 ) మృతదేహం పడి ఉందని సమాచారం రాగా పోలీసులు వెళ్లి పరిశీలించారు.తెలుపు రంగు షర్టు,వైట్ జీన్స్ పాయింట్ దరిచి ఉన్నాడు.మతిస్థిమితం లేని వ్యక్తిగా పోలీసులు అనుమానిస్తున్నారు. తెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేసినట్లుగా సీఐ మన్మధకుమార్ తెలిపారు

# నవమి వేడుకల సందర్భంగా గాంధీ నగర్ రామాలయంలో మహా అన్నదానం

## - పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( ప్రజాజ్యోతి ):** శ్రీరామనవమి వేడుకలలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ రామాలయం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నపంగు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగ ూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి లు పాల్గొన్నారు. నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల శ్రవణ్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో 34 వార్డ్ ఇంచార్జ్ ఉబ్బపల్లి మధు ఉబ్బపల్లి కాశయ్య,కమిటీ సభ్యులు ఉబ్బపల్లి అంజయ్య, ఉబ్బపల్లి పెద్ద ఎల్లయ్య,దైదా వెంకటేష్, దేవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రంగశాయిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**నిడమనూరు, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి)**ఃనిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామంలో రంగశాయిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం యడవెల్లి వల్లభ్ రెడ్డి ప్రారంభించారు.అయన మాట్లాడుతూ ముఖ్యంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో తుమ్మడం గ్రామానికి నిత్యం వందల సంఖ్యలో ప్రజలు వస్తుపోతుంటారు.ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు .ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోరారు.ఈ కార్యక్రమంలో తుమ్మడం, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజలు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి




**తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి )** ప్రజలు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్ లేకుండా ఎలాంటి అప్పిదాలకు తావు లేకుండా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ధరణిలో తప్పుడు రిపోర్టు పంపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల సర్వేయర్ల వద్ద సర్వే కోసం వచ్చిన అప్లికేషన్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంట వెంటనే పరిష్కరించి ప్రజలకు అందించాలన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన ఎంక్వయిరీ చేసి దరఖాస్తుదారులకు అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఇబ్బంది లేకుండా చూడాలని, మండలంలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని, సానిటేషన్ మంచిగా జరిగే విధంగా చూడాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం ఈనెల 14వ తేదీతో గడువు మూయనున్నందున ప్రజలకు అవగాహన కల్పించి లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, పాల్గొన్నారు

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం....

**- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి....**
**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు : కీసర సంతోష్ రెడ్డి..**



**మోతె ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని తహసీల్దార్ శ్రీకాంత్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి లు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ....రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అవుతుందన్నారు. రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తమ ప్రభుత్వం మద్దతు ధర, రైతు భరోసా ఇస్తుందన్నారు. రైతులు ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.రైతుల నుంచి ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్ రకం రూ. 2320, బి గ్రేడ్ రూ. 2300 మద్దతు ధర పొందాలని, ధాన్యం విక్రయించిన వారంలోగా రైతుల ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు.రైతుల తో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంతరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజలు సంతోషంగా ఉన్నారు.
ఈ కార్యక్రమంలో బొక్క ఉపేందర్ రెడ్డి, ఇండ్ల వెంకటేశం, వెలుగు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చడమే లక్ష్యం- నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



**నిడమనూరు, ఏప్రిల్09(ప్రజాజ్యోతి):** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగుతుందన్నారు .నాగార్జునసాగర్ నియెజకవర్గంలో అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గుర్రంపోడు మండలంలోని కొప్పోలు,జూనూతల , పెద్దవూర మండలంలోని కొత్తలూరు, అనుముల మండలంలోని అనుముల, నిడమనూరు మండలంలోని తుమ్మడం,త్రిపురారం మండలంలోని కంపాలపల్లి గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారు. దీంతో బుధవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి నియోజకవర్గంలోని పోప్పలు,జూనూతల,కొత్తలూరు,అనుముల,తుమ్మడం,కంపాలపల్లి గ్రామాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్దిదారులకు ఎంపికైన స్థలంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు సమన్వయంతో ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటు గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యుత్ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి, హాలియ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,నందికొండ మట్టారెడ్డి, మాజీ సర్పంచ్ లు విజయ్, మాజీ సర్పంచ్ ముంగి శివమారయ్య ,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి, ఉన్నం చిన్నవీరయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు శ్రీను ,చేకూరి వంశీ, మేరెడ్డి సులోచన, గడ్డం గోవిందరెడ్డి,కంపసాగర్ రంగారెడ్డి, నూకల వెంకట్ రెడ్డి,ముడిమళ్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, గోపగాని మాదవి, దనావత్ భాస్కర్ నాయక్, ఎంపీడీఓ విజయ కుమారి, భువనగిరి రమేష్,అంబటి సోమయ్య, చిట్టు రవి, మర్ల చంద్రా రెడ్డి, అమరేందర్ రెడ్డి, ఆలంపల్లి జానయ్య, సలికంటి బాలకృష్ణ. అశోక్, మహిళ అధ్యక్షురాలు పద్మ, జయక్రిష్ణ,సిద్ధనూర్ వెంకటేశ్వర్లు ,చెరక శ్రీను, మోసాల శ్రీను, మాజీ ఎంపిటిసి శ్రీను,జూలకంటి విజయకుమార్ రెడ్డి,ఐతగోని మధు, అలుగుబెల్లి సందీప్ రెడ్డి ,ఏఈ గ్రామస్థులు,రైతులు,కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.






# రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14 చివరి తేదీ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబిసి ,ఈడబ్ల్యుఎస్ వర్గాలలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కింద ఆర్థిక సహాయం అందించేందుకుగాను ఉద్దేశించి అమలు చేయనున్న రాజీవ్ యువ వికాస పథకానికి ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకుగాను, గ్రామాలు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో టామ్ టామ్ నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా, మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ సందర్భంగా, రాజీవ్ యువ వికాస పథకం పై మాట్లాడుతూ ఈ పథకం కింద వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని, వ్యవసాయేతర పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు 21 నుండి 55 సంవత్సరాల వరకు వయస్సున్నవారు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 1,50,000 వార్షిక ఆదాయం, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో 2 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారు ఈ పథకానికి అర్హులని వెల్లడించారు. ఈ పథకం కింద యూనిట్ పరిమితి 50 వేల నుండి 4 లక్షల వరకు ఉందని,50 వేల యూనిట్ కు దరఖాస్తు చేసుకున్న వారికి 100% సబ్సిడీ వస్తుందని, 50వేల ఒక రూపాయి నుండి లక్ష రూపాయల వరకు 90% సబ్సిడీ ఉంటుందని, 10% బ్యాంకు రుణం ఉంటుందని, లక్ష 1 రూపాయి నుండి 2 లక్షల రూపాయల వరకు 80% సబ్సిడీ, 20% బ్యాంకు రుణం ఉంటుందని, రెండు లక్షల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు యూనిట్లకు 70 శాతం సబ్సిడీ, 30% బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు. చిన్న నీటిపారుదల పథకాలకు 100% సబ్సిడీ ఉంటుందని ,అత్యంత దుర్భల సమూహాలకు లక్ష రూపాయలవరకు 90% సబ్సిడీ వస్తుందని ఆమె వెల్లడించారు. అభ్యర్థులు దరఖాస్తు తో పాటు, ఆయా యూనిట్లకు సంబంధించి ఆధార్ కార్డు ,రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్, సదరం ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్భల సమూహాలైతే అలాంటి దృవపత్రం జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఒక కుటుంబానికి ఐదేళ్ల కాలంలో ఒకే సంక్షేమ పథకానికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని, మొదటిసారి ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి, మహిళలు, దివ్యాంగులు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారు, ఎస్సీ, ఎస్టీ ఉపకులాల వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను దృవపత్రాలతో జత చేసి సంబంధిత ఎంపిడిఓ కార్యాలయాలలో మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో అయితే మున్సిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందజేయాలని పేర్కొన్నారు. గతంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు అన్ని పత్రాలను జత చేసి దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఇవ్వాలని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకానికి వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించిన మీదట మండల స్థాయి కమిటీ జాబితాను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపిస్తుందని, జిల్లా స్థాయి కమిటీ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జాబితాను పరిశీలించిన అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేస్తుందని ఆమె తెలిపారు. అందువల్ల జిల్లాలోని అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ ఈబిసీ వర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## అమ్మ హాస్పిటల్ లో అరుదైన శాస్త్ర చికిత్స

**హుజూర్ నగర్ ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి)** పట్టణంలోని మన అమ్మ హాస్పిటల్ నందు డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ విక్రమ్ వైద్య బృందం కలసి వ్యక్తికి అరుదైన శాస్త్ర చికిత్సను అందించారు. బుధవారంమేళ్లచెర ఎవు మండలం కందిబండ గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి గ్రామంలోని చెట్లను నరుకుతుండగా తన చేతిలో ఉన్న మెషిన్ జారడంతో దాన్ని పట్టుకోబోయిన సురేష్ ఎడమ చేయి మిషన్ లో పడడంతో చేతి 7 నరాలు తెగిపోవడంతో పట్టణంలోనీ మన అమ్మ హాస్పిటల్ లో అరుదైన శాస్త్ర చికిత్స చేసి తొలగించాల్సిన చేతి నరాలను జాయింట్ చేసి మరలా సామాన్య స్థితికి చేర్చారు.ఎంతో అరుదైన శాస్త్ర చికిత్సను హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లకుండానే హుజూర్నగర్ పట్టణంలోనేమన హాస్పిటల్ లో చికిత్స చేయడం పట్ల బాధిత బంధువులు సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నిడమనూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ





**ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా, నిడమనూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నిడమనూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి హెచ్ సి పాతబడిపోయి, పెచ్చులు ఊడిపోతున్నందున నూతన భవన నిర్మాణాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. సాధ్యమైనంత త్వరగా ఈ భవన నిర్మాణం పూర్తయితే కొత్త భవనంలోకి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మార్చవచ్చని, అందువలన ఈ నెలలోనే భవన నిర్మాణాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఇన్ పేషెంట్, ఏ ఎన్ సీ రిజిస్టర్ లను, హై రిస్క్ చార్టును తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి నిడమనూరు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున అన్ని వైద్య సేవలను పి హెచ్ సి ద్వారా అందించేందుకు డాక్టర్లు కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని చెప్పారు. ప్రస్తుతం నిడమనూరు పి హెచ్ సి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ఆమె డాక్టర్ అరవింద్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నూతన రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తులు, ధరణి దరఖాస్తుల పై ఆరా తీశారు.నూతన రేషన్ కార్డులకు పెద్ద మొత్తంలో దరఖాస్తులు వచ్చేందుకు అవకాశం ఉన్నందున ఎప్పటి దరఖాస్తులు అప్పుడే పరిశీలించి విచారణ పూర్తి చేయాలని ఆమె తహసిల్దార్ కృష్ణయ్యను ఆదేశించారు. అంతేకాక రబీ ధాన్యం కొనుగోలు కు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడమే కాకుండా, జాప్యం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎప్పటికప్పుడే మిల్లులకు పంపించాలని సూచించారు.

## పోషణ పక్షం ప్రత్యేక కార్యక్రమానికి అన్ని ఏర్పాటు చేయాలి



**నల్గొండ ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి ప్రతినిధి)**: పోషణ పక్షం- 2025 అమలులో భాగంగా ఈనెల 11 న దేవరకొండలో నిర్వహించనున్న పోషణ పక్షం ప్రత్యేక కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. పోషణ పక్షం- 2025 పై బుధవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ ,సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహిళలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల్లో పోషణ లోపం లేకుండా ఉండేందుకు సరైన ఎదుగుదల ఉండేలా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అవగాహన కల్పించేందుకుగాను ప్రతి సంవత్సరం పోషణ అభియాన్ కింద పోషణ మాసోత్సవాలు, పక్షోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఏప్రిల్ 8 నుండి పోషణ పక్షోత్సవాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం అమలులో భాగంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఏప్రిల్ 8న అన్ని శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీల బరువును తీయడం, గర్భిణీ స్త్రీల సంరక్షణపై భర్తలతోపాటు, ప్రజలకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించడం, అలాగే రెండు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ, అంగన్వాడీలు, ఆశ,, ఏఎన్ఎంలు ఇళ్లను సందర్శించడం ద్వారా తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించడం, అనుబంధ ఆహార పద్ధతులను, వ్యాధి నిరోధకత గురించి తెలియజేయడం, మొదటి వెయ్యి రోజుల్లో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను, గర్భిణి స్త్రీలు, పాలిచ్చే తల్లులకు మరియు సంరక్షకులతో కమ్యూనిటీ సమావేశాలు నిర్వహించడం, పరిశుభ్రత పై అవగాహన ,శిశువులకు ఇన్ఫెక్షన్లు రాకుండా నివారించడంపై అవగాహన ,రక్తహీనతపై కౌమార బాలికలు, గర్భిణీ స్త్రీలు, ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు రక్త హీనత నివారణకై రక్త పరీక్షల నిర్వహణ, అవగాహన, స్థానికంగా లభ్యమయ్యే ఆహార పదార్థాలు, చిరుధాన్యాల ఉపయోగం, వాటిపై కార్యక్రమాల ఏర్పాటు, పోషణ ట్రాకర్ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇందుకు దేవరకొండ డివిజన్లో మహిళలు ,బాలింతలు, గర్భిణి స్త్రీలు, చిన్నపిల్లలకు అవగాహన కల్పించేందుకుగాను ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి గర్భిణీ స్త్రీలు, బాలింతలు ,చిన్న పిల్లల తల్లులు, అలాగే వారి భర్తలు, తల్లిదండ్రులు అందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు .ఇందులో భాగంగా అవసరమైన సౌకర్యాలన్నీ కల్పించాలని చెప్పారు. ప్రత్యేకించి మిల్లెట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లల్లో ఒబిసిడి తగ్గించడం, పనిచేసే మహిళల్లో పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్చే విధంగా క్రష్ లు ఏర్పాటు చేయడం, బరువు తక్కువ ఉన్న పిల్లల బరువు, ఎదుగుదల, తీసుకోవాల్సిన పోషకాహారం, జాగ్రత్తలపై అవసరమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చార్టులు, అవగాహన కల్పించే వక్తలను గుర్తించాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి ,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఏపీ డి శారద, ఉపవైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల ఇన్చార్జి అధికారి రాజేష్ ,సిపిఓ తదితరులు ఈ సమస్య సమావేశానికి హాజరయ్యారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**రబీ ధాన్యం కొనుగోలులో భాగంగా 384 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు**

**నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలి**

**కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని నిర్వాహకులు ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి**

**రైతులకు రెండు, మూడు రోజుల్లో ధాన్యం అమ్మిన డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో జమ అయ్యే విధంగా చూడాలని అధికారులకు ఆదేశం**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**22 లక్షల రూపాయల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొంత నిధులతో నిర్మించిన భవనాన్ని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి ప్రారంభం**





**నల్గొండ ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి ప్రతినిధి):** తేమ, తాలు లేకుండా నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, వెలిమినేడు, పెదకాపర్తి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేకాక వెలిమినేడులో 22 లక్షల రూపాయల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొంత నిధులతో నిర్మించిన భవనాన్ని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలులో భాగంగా 384 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,అన్ని కొనుగోలు కేంద్రాలలో తాగునీరు,ఓ ఆర్ఎస్ పాకెట్లు, టెంటు, కుర్చీలు వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.నకిరేకల్ నియోజకవర్గంలో మొత్తం 50 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, 45 దొడ్డు ధాన్యం కేంద్రాలు, 5 సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం సాధారణ ధాన్యం రకానికి ప్రకటించిన మద్దతు ధర 2300/-రూపాయలు, గ్రేడ్ “ఏ” రకానికి క్వింటాలుకు 2,320/- రూపాయలతో పాటు, సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తాలు, తేమ లేకుండా ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని నిర్వాహకులు ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, రైతులకు రెండు, మూడు రోజుల్లో ధాన్యం అమ్మిన డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో జమ అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యానికి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువపత్రాలు ఇవ్వాలని అన్నారు. రైస్ మిల్లర్లు, రైతులకు తాలు ,తేమ సమస్యలు రాకుండా ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ మిషన్లు ఏర్పాటు చేశామని, అంతేకాక మాన్యువల్ ప్యాడీ క్లీనింగ్ మిషన్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.